# అల్లుని మంచితనం

అల్లంత దూరంలో ఉండగానే పునుగు జవ్వాది వాసనలు గుప్పు గుప్పు
ున్నాయి.

పిల్లన గ్రోవి నుంచి మధురమైన పిలుపు వీనుల విందుగా హృదయ
ంజకంగా వినవస్తోంది.

పట్టు పీతాంబరం గరగరలు -

నుదుట దిద్దిన కస్తూరి తావులు -

అన్నీ శ్రీకృష్ణుల వారి రాకనే - వారు రాకనే - తెలుపుతున్నాయి.

వానరాకముందే మబ్బులు వానరాకడ తెలుపుతాయి. కోయిల కూతలు
సంతాగమనాన్ని ముందుగానే తెలుపుతాయి. అంతకంటే ముందే మావిచివుళ్ల
ుధుమాస సమాగమాన్ని తెలుపుతాయి.

ఇప్పుడీ సువాసనలు, మురళీ రవాలు, అన్నీ శ్రీవారి రాక తెలియ
ేస్తున్నాయి.

ఎలాగైతేనేం వచ్చాడయ్యా....

అలనాడు ఇళాదేవి వెంట వెళ్లిన వాడు - మళ్లీ ఇన్నాళ్లకు ఇన్నేళ్లకు కళ్లకు
ుండువుగా వస్తున్నాడు.. ఔను వస్తున్నాడు వలపు తేటగా- పిలుపు పీటగా -
ులపు మీటగా.

'ఓహో - గోపాలసామి గారా! ఇప్పుడు తమ కాపురం ఏ పురం? అహో!
ాలా కాలానికి మీ పాదయుగం కన్నాం.... పదరవళి విన్నాం. మురళీ రవళి
ింటున్నాం' అంది చిలక.

నిజానికి అది చిలుకపలుకే..

లోపల గదిలో - మదిలో దిగులు నింపుకున్న - రాధాదేవి అంతరంగాన్ని
ప్రతిబింబించే ఉలుకే!

అది విన్న శ్రీకృష్ణుడు నవ్వాడు...

నవ్వి, దాన్ని వెంతకు తీసుకున్నాడు.

తీసుకుని చప్పుడయ్యేలా దాన్నే ముద్దాడాడు.

ముద్దాడి మురిపెం అంటా పరిమళించేలా" చిలకా! నేనెవర్నో! చిలక

వాహనుడైన మన్మధుడి తండ్రినే! నన్ను నీవు మలకన చెయ్యొచ్చా! వెళ్లు లోపలికి లోపల అలకల మధ్య నలుగుతున్న అలికులవేణికి నా కబురు నివేదించిరా! అన్నాడు కృష్ణుడు.

వెళ్లనంటే వెళ్లనంది చిలక.

చిన్న బుచ్చుకోలేదు శ్రీకృష్ణుడు. చిన్ననాటి నుంచీ రాధ మనసు తెలిసిన చిన్నవాడటం వల్ల చిలుకని దువ్వి చిరునవ్వు రువ్వి లోపలికి నడిచాడు

అక్కడ రాధను చూసి.......

'స్నానం చెయ్యవేం? వలువ మడతలు కట్టలేదేం? తిలకం దిద్దలేదేం? నగలు ధరించలేదేం? మౌనం వహించావేం?

మనం చెయ్యని నేరం తలపోస్తూ చేరదియ్యక అలిగావేమే సింగారీ!

నిన్నే నమ్మిన వాడిని ఎక్కడలేని అగడు చేస్తావేం? ఇది న్యాయమా? ఇది ధర్మమా?

ఇదెక్కడి న్యాయమే పలుకనైనా పలుకవు?

ఇదేం ధర్మమే పిలిచినా ఉలకవు పలకవు?"

అలా నిందించి నిలదీసినా రాధ పన్నెత్తి మాటాడనూ లేదు. కన్నెత్తి చూడనూ లేదు.

అలా కాదనుకుని నయ వినయాలు విడిచి, నయ నిష్ఠూరాలు - నయన సుందర సౌందర్యారాధనగా - మొదలు పెట్టాడు.

'రాధా! కాళీయుడ్ని ఎందుకు మర్దించాననుకున్నావ్? దానికీ నాకూ పురాణ పగా? లేదే? నేనేం పక్షి పక్షపాతిని కానే - పక్షి వాహనుడ్ని అంతే అయినా అది నీ జడతో సరిసమానంగా ఉందని అది అవమానంగా భావించి కదా కాళీయుడ్ని మర్దించింది!

నాకు కంసుడితో వైరం నిజమే అయినా వైరి ఆయుధం అని మాత్రమే అతని విల్లు తుత్తునియలు చేశానా? ఊహూ అది నీ కనుబొమలతో పోటీ పడుతున్నదని కదా దాన్ని చెరుకునులాగా ముక్కలు ముక్కలుగా విరిచింది!

రాధా! నిజం చెప్పు! గోవర్థన గిరిని ఎత్తేసే అవసరం నాకేం వచ్చింది. గోగోప బాలికలను రక్షించాలనుకుంటే ఆ పిడుగుల వర్షాన్నే ఆపేసే వాడిని కదా! అది కాదు... ఆగిరి... నీ పయోరుహాలకు జోడవుతున్నదని కదా ఎత్తేసింది!

పాపం! శకటాసురుడు శకటంలా వస్తే ఓ మూల దాచేయక కూలదన్నేసింది

ందుకనో మరిచావా? అది నీ కటి చక్రాకారంతో సై అన్నదని కదా రాధా!

అలాటి వాడిని - గుట్టు మట్టుగా నీ వలపు వయ్యారాలు అంతో యింతో ఆనందించే వాడిని - నన్ను - నన్నిలా రట్టు చేస్తావా రాధా? రమ్మన రాదా! చేర రమ్మన రాదా! కిమ్మనకుండా ఎందుకీ బిగువు? నగవులు విరియబూయవలసిన ఆ అధరాలపై అలక నిలవడం లేదు రాధా! ఊఁ అను... నను పిలువు...'

అతని మాటలన్నీ అగ్నిలో ఆజ్యం పోసిన రీతిగా ఆమెలో వెతలే పెంచాయి. అందుకే రాధ యింకా మౌనాన్నే ఆశ్రయించింది.

'రాధా! నవ్వరాదా! నన్నేల రాదా? నన్నేలరాధా రట్టు చేస్తావు? ఒక్కసారి గతం గుర్తుచేసుకో. అన్నీ గుర్తు తెచ్చుకో.."

క్షణం ఆగేడు

ఒక్కొక్కటి గుర్తు చేసుకుంటూ గుర్తు చేయసాగాడు.

"నువ్వూ నేనూ ఒకటిగా గడిపిన ఆ మధురాతి మధుర సమయాలను మరిచిపోయావా? నా ఎదుటే చీర విడిచి, బిత్తరినయ్యా నయ్యా నల్లనయ్యా నన్ను చూడవద్దు అటు తిరుగు అని నవ్వేదానివి... అది మరిచిపోయావా రాధా?

నా ఎదుటే - సిగ్గు విడిచి ఎన్నో చేసి చిన్నవాడివిలే ఏం ఫరవాలేదు నాకేం భయం లేదు అనేదానివి అది మరిచావా?

చెప్పరానివి ఎన్నో చెప్పావు.

చెయ్యరానివి ఎన్నెన్నో చెయించావు.

చిన్న వాడినని- ఏది గుట్టో ఏది రట్టో తెలియదని తెలిసో తెలియకో అమ్మతో అన్నీ చెబుతానేమోనని మన మధ్య రహస్యాలు మనమధ్యే ఉండిపోవాలి - మూడో కంటి వాడికి తెలియకూడదు - అన్నావు. మూడో కంటి వాడంటే ఆ పరమశివుడేనా ఆయనకి నేనెందుకు చెప్తాను అయినా చెప్పినా చెప్పకున్నా ఆయన ఆపై ఉంటాడు కదా పై నున్నవాడు క్రిందున్న వాళ్ల రహస్యాలయినా చూసేస్తాడు కదా అంటే నవ్వేశావు నువ్వు....... నవ్వుతూనే నలుగురి నోళ్లల్లో నానకూడదు అంటే రహస్యం రహస్యంలాగే వుండాలోయ్ అని అమ్మతో కూడా చెప్పొద్దు అని చెప్పి నాతో ఒట్టు వేయించుకున్నావు. మరిచావా?

అన్నీ నేర్పావు. అన్నీ అమర్చావు

అన్నీ ఆనందింప చేశావు. అలరించావు.

ఇప్పుడు అవేవీ కాదన్నట్లు - నన్ను మరిచినట్టు - నీవే... నీ దారేదో నీది,

నాదారి....." అర్ధోక్తిలో ఆగేడు కృష్ణుడు. రాధ ఏమీ అనలేదు.

'నిజమే రాధా!'

ఏమిటా నిజం అన్నట్ట చూసిందామె

'బుద్ధిలేకే దశావతారాలెత్తాను... తొప్పే'

ఇదేమిటీ కొత్త పోకడ అన్నట్టు చూసింది రాధ

ఆమె చూసిన ఆ రెండు చూపులతో మురిసి అదే పరమభాగ్యం అనుకుని అందుకున్నాడు కృష్ణుడు.

అతనేదో ప్రారంభించబోతున్నాడని మరేం మాయ మాటలు చెబుతాడో అని అతని కళ్లల్లో కళ్లు పెట్టి చూసింది రాధ.

చెప్పబోతున్న వాడల్లా ఆగి క్షణం సేపు పరవశంగా చూసి అన్నాడు. 'నిన్ను నమ్మకూడదు రాధా!'

ఆ మాట విని ఆశ్చర్యపోయింది.

'అవును. నిన్ను నమ్మకూడదు రాధా! నీ కురులు కుటిలాలు.. నీ చూపులు చపలాలు! నీ కనుబొమలు వంకరలు. నీ యవ్వనగిరులు కఠినాలు... నన్ను కర్కశం.... ఇక నీకు దయ ఎలా పుడుతుంది? అంతా కఠినం... కఠినం..'

రాధకు చిర్రెత్తింది... కోపంతో ఖసకొట్టింది

'ఎవరు పిలిచారు నిన్ను? ఎందుకొచ్చావిప్పటికి? ఏం పని? నేనెవ్వరు? నువ్వెవ్వరు? ఎవ్వరికెవ్వరు? దేనికిది?మీ ఆవిడ ఆ ఎలజవ్వని... ఇళ... వింటే రట్టు చేస్తుంది... వచ్చి చాలాసేపయ్యింది. వెళ్లు... అందరూ నిన్నూ నన్నూ చూసి నవ్వకముందే వెళ్లిపో బాబా నీకో నమస్కారం.

నీకు నిలకడ లేదు. ఓర్పులేదు. నీతో నేస్తం అబద్ధం. నీ ప్రేమ హుళక్కి... పైపై మాటలు చాలు. నీ నీతులు నీ మెచ్చుకోలు మాటలు నమ్మకూడదు. నువ్వు కపటివి. క్రూరుడివి. స్వకార్యపరుడివి. దయలేదు. చపలుడివి. అబద్ధాల కోరువవి. నిన్నెలా నమ్మడం.

నీప్రేమంతా నాదే... నీ సయ్యాటలన్నీ నాతోనే... నీ ముద్దు మురిపాలన్నీ నావే నావే అనుకున్నాను. కానీ నాతోనే కాదు ఎవరితో అయినా యింతే అనుకోలేదు. అలా నటించడం నీ నైజం అని తెలుసుకోలేదు. అయినా బ్రహ్మనెత్తిన చెయ్యేసి ప్రమాణం చేసినా నల్లని వానిని నమ్మొచ్చునా? ఊహూం

ఏవేవో గుర్తు చేశావు...

నిజమే...

అప్పటి రాధ వేరు... అప్పటి కృష్ణుడూ వేరు

ఇప్పటి రాధ వేరు... ఇప్పటి కృష్ణుడూ వేరు

ఇక అప్పటి మాటలు.. అప్పటి చేష్టలు...అప్పటి ముచ్చట్లు తలపోసి చింతించటం వల్ల ఫలితం ఏమిటయ్యా స్వామీ! ముసలితనంలో వయసు ముచ్చటలు గుర్తు చేసుకోవడం వల్ల ఏం సుఖం వుంటుందో ఇదీ అంతే!

అల్లంత వయస్సు వాడిని ఇల్లంత వయసుకాడిని చేసిందెందుకో ప్రేమతో ఎత్తి పెంచిందెందుకో ఆలోచించుకో....

అలా పెంచింది... నిను జతకూడి సుఖించడానికా? నీ ప్రియురాలు... ఇల్లాలు... ఇళాదేవి గారికి అప్పగించడానికా? ఆలోచించుకో

అయినా నిన్ననేం లాభం?

మాట విషం... మనస్సూ విషం.

ఏం కోపంగా వుందా?

నీ చెలికాడెవరు? గొంతునిండా 'విషం' నింపుకున్న స్థాణువు కాదూ?

నువ్వూ.... పూతన... అది ఆ విషకుచ.... దాని చనుబాలు తాగలేదూ? ఆ విషం నీ రక్తంలో ఇంకి ఉండదుటయ్యా!

నువ్వుండేదెక్కడ? విషనిధిలో (జలనిధి... జలధి...సముద్రం) కాదూ? అందులోనూ విషధరుడైన శేషపాన్పుపై కాదూ శయనించేది! ఇక నీకు విషమగుణం ఎలా పోతుంది బాబూ!

విషకంధరు నెచ్చెలివై విషకుచ చనుబాలు గ్రోలి విషనిధిలోనన్

విషధరుపై తగు నీదగు విషమగుణంబేలపోవు విషరుహ నయనా!

చాలు బాబా! చాలు

గగనకుసుమంబు గొడ్రాలు కన్నబిడ్డ

శశవిషాణంబు దుర్బీజ జాతుఘనత

........ అల్లుని మంచి తనము కలదె? నిన్నన పనియేమి?

అయినా లోకంలో అల్లుని మంచితనం ఎక్కడైనా వుందా! నమ్మిన నా బుద్ధి తక్కువకానీ... పో! పో! మళ్లీ ఇటురాకు...

మానమె ధనమున్ గేహము

మానమె సర్వంబు చూడ మానవతులకున్..... అని ఆమె అంటుంటే

మురాసురారి.... దగ్గరిగా వెళ్లి అన్నాడు

రమణీ దాసరి తప్పు దండమున తీరు
తీరుమాన మటంచని తెరవ పాద
పద్మముల వ్రాలె నళి తమ్మి వ్రాలి నటుల
అంతే రాధకి ఏం గుర్తుకొచ్చిందో మరి!
కని మంజీరము ఘల్లన వనజజ రుద్రాది విబుదవర సేవ్యంబై
తనరిన హరి శిర మచ్చో వనజేక్షణ ద్రోచె వామపాదము చేతన్...
(మరి ఎవరికేం గుర్తొస్తున్నదో! సత్యభామ గుర్తు రావడం లేదా మీకు)
(రాధికా సాంత్వనం చదివిన ప్రేరణతో)

• • •

